క్లుప్తంగా


విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి సోమవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేటు తరహా సాంకేతిక విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి సారించినట్టు చెప్పారు. వినూత్న సంస్కరణలతో ఆధునిక ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించాలని సంకల్పించిందన్నారు. మాజీ ఎంపీపీ వెంకటగంగ రాజు(బుజ్జి), హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణ పనులు



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామమేశ్వరరావు

గూడెంకొత్తవీధి: మండలంలో గృహ నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణ పనులకు సంబంధించి వివిధ స్టేజిల వారీగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. శానిటేషన్‌పై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈవో పీఆర్డీ పాపారావు తదితరులున్నారు.

నేడు బోదులూరులో 'గడప గడపకు'

మారేడుమిల్లి: మండలంలోని బోదులూరు పంచాయతీ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొవాలని కోరారు. మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఘటాల ఊరేగింపులో భక్తులు

అనంతగిరి/హుకుంపేట: మండలంలోని పెదకోట పంచాయతీ తొంకోట గ్రామంలో కొలువైన అమ్మవారి రెండు రోజుల జాతర సోమవారం ముగిసింది. గిరిజన ఆచార సంప్రదాయం నడుమ పండగ జరిగింది. ఈ సందర్భంగా భక్తులతో కలిసి జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం పూజలు చేశారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి



ఎంపీడీవో వెంకటేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అరకులోయ రూరల్: స్థానిక పశు సంవర్ధకశాఖ కార్యాలయాన్ని ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ చిన్నారావు, ఎంపీటీసీ సభ్యులు భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీడీవో వెంకటేష్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. దీనిపై తక్షణమే విచారణ చేయాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్‌లు ప్రసాద్, సూర్యప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌కుమార్, కొండలరావు, సుందర్‌రావు, పరుశురాం తదితరులున్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

- ఘనంగా ప్రజా సంకల్పయాత్ర నాలుగేళ్ల వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



చింతపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ అనూషాదేవి, నేతలు



కేక్ కట్ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, చిత్రంలో జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి



అరకులోయలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఉషారాణి



అనంతగిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, నేతలు



హుకుంపేటలో రోగులకు రొట్టెలను అందజేస్తున్న ఎంపీపీ రాజుబాబు, నాయకులు



రాజేంద్రపాలెంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు



డుంబ్రిగుడలో మహానేత వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, నేతలు



పెదబయలులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ముంచంగిపుట్టులో మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సీతమ్మ, నేతలు



రంపులలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కుమారి, నేతలు

అరకులోయ రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా వాడవాడలా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సోమవారం జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి చరిత్ర లిఖించారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అభివర్ణించారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.

– అరకులోయలో జరిగిన వేడుకలో ఎంపీపీ ఉషారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, ఎంపీటీసీ సభ్యులు భీమరాజు, శత్రుగున్, సర్పంచ్‌లు భాస్కర్, రాధిక, బుటికి, సుస్మిత, నాయకులు అరుణకుమారి, యాసీన్, సాంబ, సుంద్ర, అప్పాలు, కిరణ్, సోమేష్, నర్సింగరావు, గెన్ను, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ, సర్పంచ్ సీతయ్య, నాయకులు గంగన్నదొర, స్వామి, డానియేలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, సర్పంచ్ పూర్ణిమ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, సొసైటీ బ్యాంకు చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బాక ఈశ్వరి, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనంద్‌రావు, పంచడి లలిత, ఎంపీటీసీలు పద్మ, విజయ, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, హరి, శారద, ఉప సర్పంచ్ జగ్గునాయుడు, నాయకులు, సింహాచలం, శ్రీరాములు, గణపతి, శ్రావణ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: స్థానిక వైఎస్సార్ పార్కులో జరిగిన వేడుకలో మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, వైస్ ఎంపీపీ రాజుబాబు, నాయకులు సూరయ్య, గంగా భవానీ, కనకరాజు, తమ్మన్న, నవీన, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని ఎంపీపీ అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, నర్సింగరావు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మూర్తి, వైస్ చైర్మన్ ఎర్మియా తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ కోరాబూ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు దారలక్ష్మి, జయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బడుగు రమేష్, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ, వైస్ ఎంపీపీ నూకాలు, సర్పంచ్ శ్రీను, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, నాయకులు సత్యనారాయణ, శేఖర్, గంగాధర్, దేముడు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి గిరిజన సమస్యలు

పాడేరు రూరల్: కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కె.సూరిబాబు తదితరులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుత్తులపుట్టులో గిరిజనేతరుల అక్రమ కట్టడాల నివారణకు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ తమర్బ వెంకటేశ్వర్ల నాయుడు, నాయకులు లింగమూర్తి, గోపి, నడిపన్న, గోపాల్, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు రోషిణి



డుంబ్రిగుడలో మాట్లాడుతున్న ఎంపీపీ బాక ఈశ్వరి

అరకులోయ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉషారాణి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రధాన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అధికారులు గ్రామల్లో నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. జెడ్పిటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, అధికారులు స్పందించి, నిలువరించాలన్నారు. సీఐ జి.దేముడుబాబు మాట్లాడుతూ పండగ వేళల్లో పేకాట, కోళ్లపందాలు నిర్వహిస్తే చర్యలు తీస్నవన్నారు. వైస్ ఎంపీపీలు రామన్న, సుమాంజలి, ఎంపీడీవో వెంకటేష్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు భీమరాజు, ఆర్ఐ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వినీల, ఎస్ఐ కుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో ఎంపీపీ బాక ఈశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. డుంబ్రిగుడ, కొర్రా ప్రాంతాల్లోని జల్‌జీవన్ ద్వారా కుళాయిల ఏర్పాట్లు పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీనిపై స్పందించిన ఎంపీపీ వెంటనే తాగునీటి కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో నగేష్‌ను ఆదేశించారు. వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత, ఎంపీడీవో నగేష్, తహసీల్దార్ ముజీబ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



పేదలకు దుస్తులు అందజేస్తున్న పాస్టర్లు సాల్మన్‌రాజు, మనోహర్‌రాజ్

రాజవొమ్మంగి: మండలంలోని వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లిలో గ్రామంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఏజెన్సీ మిషనరీ రెవరెండ్ డి.డి.ఎస్.మనోహర్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. తెలంగాణ స్టేట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె సాల్మన్‌రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెవరెండ్ మనోహర్‌రాజు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సుమారు లక్ష రూపాయల విలువ చేస్తే దుస్తులను సార్లంక, సిరిపురం, కోదులవీధి, పైడిపాల, వేలంగి, తంటికొండ, వంచంగి తదితర గ్రామాల్లోని పేదలకు పంపిణీ చేసినట్టు మనోహర్‌రాజ్ తెలిపారు. రాజుబాబు, అర్జున్, సత్యనారాయణరెడ్డి, రత్నరాజ్, జవహర్‌బాబు, మోహన్, నరసయ్య, మాణిక్యం, మోజెస్, బాబు, పాల్ తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయుడు శ్రీను పడాల్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంఈవో చెల్లయ్య, హెచ్‌ఎం రాజేశ్వరి, మృతుడు కుటుంబానికి దహన సంస్కారాలకు నిమిత్తం ఆర్థికం సాయం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను త్వరగా అందేటట్టుగా చూస్తానని ఎంఈవో చెల్లయ్య భరోసా ఇచ్చారు. సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

కొయ్యూరు: స్థానిక గురుకుల పాఠశాలలో రాజేంద్రపాలెం వైద్యుడు సంపత్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో అనారోగ్యానికి దూరంగా ఉండవచ్చన్నారు. నిల్వ ఉంచిన ఆహారాన్ని తీసుకోవద్దన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మోహన్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా 30 మందికి వైద్య పరీక్షలు చేశారు.

కమల కుటుంబాన్ని ఆదుకోవాలి

చింతూరు: ఒకేరోజు ముగ్గురిని కోల్పోయిన కమల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. ఇరకంపేట గ్రామాన్ని సోమవారం సీపీఎం, టీడీపీ నాయకులు సందర్శించి కమల కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని, వైద్యసేవలందేలా చర్యలు చేపట్టాలని కోరారు. సురేష్, చిన్నారెడ్డి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై నేడు ప్రజావేదిక

రాజవొమ్మంగి: మండలంలో 2020–21, 2021–22 ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి మంగళవారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఉపాధి పీవో, ఎంపీడీవో బాపన్నదొర చెప్పారు. ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఉదయం 10గంటలకు నిర్వహించే కార్యక్రమానికి డ్వామా పీడీ రమేష్‌రామన్ హాజరవుతారని తెలిపారు. రెండేళ్లలో మండలంలో సుమారు రూ. 26 కోట్ల విలువైన ఉపాధి పనులు జరిగినట్టు పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని 19 పంచాయతీల్లో సామాజిక తనిఖీకు సంబంధించి గ్రామ సభలు పూర్తయినట్టు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పాడేరు రూరల్ : ప్యాప్టో జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం పాడేరులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ప్యాప్టో జిల్లా చైర్మన్‌గా రావుల జగన్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.రామకృష్ణ, కో–చైర్మన్లుగా వెంకటరమణ, ఉప ప్రధాన కార్యదర్శులుగా వి.ఉమామహేశ్వరరావు, ఎస్. శేషగిరిరావు, వై. జానకిరామ్‌నాయుడేటి, కార్యదర్శిగా కె.కృష్ణమూర్తి, ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కల స్వైర విహారం



బస్టాండు జంక్షన్ వద్ద కుక్కలు

వై.రామవరం: మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, గుంపులుగా తిరుగుతూ పాదచారులు, వాహనచోదకులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు కుక్కకాటు బాధితుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



జడ్డంగి పీహెచ్‌సీలో గర్భిణులను పరీక్షిస్తున్న డాక్టర్ యామినిప్రియ



లంబసింగి పీహెచ్‌సీలో ఆరోగ్య పరీక్షలకు వచ్చిన గర్భిణులు, బాలింతలు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పీహెచ్‌సీలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యాధికారులు సుజి, యామినిప్రియ ఆధ్వర్యంలో 103 మంది గర్భిణులకు ఆరోగ్య, స్కానింగ్, రక్తపరీక్షలు చేశారు. హైరిస్క్‌లో ఉన్న ఒక గర్భిణిను గుర్తించి ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉంచినట్టు డాక్టర్ సుజి తెలిపారు. హెచ్ఈ సుధాకర్, హెచ్‌వీ వెంకటరమణ, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి, సత్యనారాయణ, దీపిక, దుర్గ పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: లంబసింగి పీహెచ్‌సీలో నిర్వహించిన శిబిరంలో 175 మంది గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేసినట్టు వైద్యాధికారి మరేమ్మ తెలిపారు. అనంతరం పలువురు మహిళలకు ఆధార్ కోసం వివరాలు తీసుకున్నామని, 30 మంకి యూనియన్ బ్యాంకులో ఖాతా నమోదు చేయించామన్నారు. ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ యూనిట్ ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు చెందిన రామ్ గోపాల్, మల్లికార్జున్, డాక్టర్ నీరజ, యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు, ఏఎన్ఎంలు ,ఆశ కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన

- జి.మాడుగుల, అడ్డతీగలలో 'గడప గడపకు' అనూహ్య స్పందన
- గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి



గెమ్మిలిలో ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

జి.మాడుగుల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని గెమ్మిలి పంచాయతీలో ఊడపాలెం, వందనపల్లి, పెదబయలు, పొత్తడిగొంది, సంగంబంద, చామకూరపాలెం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 173 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో, సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని లబ్ధిదారులు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దుతు తెలిపి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆమె కోరారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ టి.నర్సింగరావు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, సర్పంచ్ ఎస్.కొండబాబు, ఎంపీటీసీ జి.సన్యాసిదొర, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండంనాయుడు, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ నాగుర్‌బాబు, నాయకులు కళ్యాణం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధి:

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని నిమ్మలపాలెం, మల్లవరం, మామిళ్ల గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ధనలక్ష్మి ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా హామీలన్నీ నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ఎన్నో పథకాలను అమలుచేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్య, వైద్య సదుపాయాలు మెరుగుపర్చడానికి నిధులు భారీగా కేటాయిస్తున్నారన్నారు. రాష్ట్ర రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కారు రాంబాబు, ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.